అక్టోబర్ – నవంబర్, 2021

# సింగరేణీయుల సమాచారం



## సింగరేణి పనితీరు బాగుంది, ఇతర రాష్ట్రాలకు సింగరేణిని విస్తరించాలి
## కేంద్ర సహాయ మంత్రి శ్రీ రావుసాహెబ్ పాటిల్ దాన్వే





భూపాలపల్లి ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ జనరేషన్ ప్లాంటును ప్రారంభిస్తున్న స్థానిక ఎం.ఎల్.ఎ. శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి, సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎస్.చంద్రశేఖర్, శ్రీ ఎన్.బలరామ్, శ్రీ డి.సత్యనారాయణరావు, గుర్తింపు కార్మిక సంఘం (టి.బి.జి.కె.ఎస్) అధ్యక్షులు శ్రీ బి.వెంకట్రావ్

# బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్, సోలార్ రంగాలలో సింగరేణి ప్రగతి ప్రశంసనీయం



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పనితీరు బాగుందని, బొగ్గు ఉత్పత్తిలోనే కాక థర్మల్, సోలార్ విద్యుత్తు రంగాల్లో కంపెనీ సాధిస్తున్న ప్రగతి ప్రశంసనీయమని కేంద్ర బొగ్గు, రైల్వే, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ రావుసాహెబ్ పాటిల్ దాన్వే పేర్కొన్నారు. హైద్రాబాద్‌లో ఆయన నవంబర్ 1వ తేదీ నాడు సింగరేణి కాలరీస్ కంపెనీపై సంస్థ ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. ఎన్నో దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తిలో ఉన్న సింగరేణి సంస్థ గత 6 సంవత్సరాలుగా సాధించిన వృద్ధి ప్రశంసనీయమనీ, జాతి సేవలో బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్, సోలార్ రంగాల్లో సేవలందిస్తున్న సింగరేణి ఉద్యోగులను, అధికారులను, కార్మికులను తాను ప్రత్యేకించి అభినందిస్తున్నానని పేర్కొన్నారు.

సింగరేణి సంస్థ గురించి, సాధిస్తున్న ప్రగతి గురించి సంస్థ సి అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌తో పాటు డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్.చంద్రశేఖర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా ప్రతీ అంశంపైన కేంద్రమంత్రి శ్రీ దాన్వే ప్రత్యేక ఆసక్తి కనపరుస్తూ, పూర్తి వివరాలు తెలుసుకొన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ తో పాటు సోలార్ పవర్ ఉత్పత్తిలోకి కూడా అడుగుపెట్టడంపై ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల్లో కూడా సోలార్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చని సూచించారు.

సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో నైనీ, న్యూపాత్రపాద బ్లాకులు చేపట్టిన విషయాన్ని వివరించగా, ఇంకా ఇతర రాష్ట్రాల్లో కూడా బొగ్గు బ్లాకులు చేపట్టవచ్చునన్నారు. సింగరేణి చేపట్టిన పర్యావరణ హిత చర్యలు, ఓవర్ బర్డెను నుండి ఇసుక తయారీ, సి.ఎస్.ఆర్. నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులపై తన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఛైర్మన్‌తో మాట్లాడుతూ త్వరలోనే తాను సింగరేణిని సందర్శించాలను కొంటున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో లేదా ఆ తర్వాత సింగరేణి గనులను, సోలార్ కేంద్రాలు, థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా సందర్శిస్తానని తెలియజేశారు. దేశ, ఇంధన అవసరాలు తీర్చడంలో సింగరేణి చేస్తున్న బహుముఖ కృషి ఇతరులకు ఆదర్శ ప్రాయమని ఆయన పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో ఇంకా డైరెక్టర్ (ఫైనాన్స్, ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్) శ్రీ ఎన్.బలరామ్, డైరెక్టర్ (ఇ అండ్ ఎం) శ్రీ డి.సత్యనారాయణరావు, ఇ.డి. (కోల్ మూమెంట్) శ్రీ జె.ఆల్విన్, జి.ఎం. (కో ఆర్డినేషన్) శ్రీ కె.సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆ తర్వాత వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆయన కోల్‌కత్తలో జరుగుతున్న 47వ కోల్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్నారు. హైద్రాబాద్ నుండి ఆయన తన సందేశం ఇస్తూ కోలిండియా దేశ ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తోందని, దేశంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎటువంటి కొరత లేకుండా బొగ్గును అందించే బాధ్యతను ప్రభుత్వరంగ సంస్థలు సమర్థంగా నిర్వహించాలన్నారు. 2025 నాటికి 1000 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి స్థాయికి కోలిండియా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.



సింగరేణీయుల సమాచారం

## లోపలి పేజీల్లో.....

గడిచిన 7 నెలల టర్నోవర్, లాభాలు. బొగ్గు ఉత్పత్తి, రవాణా 2
థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయ స్థాయిలో పలు అవార్డులు 3
కోవిడ్‌పై పోరుకు రూ.71 కోట్లకు పైగా వెచ్చించిన సింగరేణి 4
కోవిడ్‌పై పోరుకు రూ.71 కోట్లకు పైగా వెచ్చించిన సింగరేణి 5
సింగరేణిలో 5 ఆక్సిజన్ ప్లాంటుల ఏర్పాటు 6
నైనీ బొగ్గు బ్లాకు నుండి ఈ ఏడాది చివరికల్లా బొగ్గు ఉత్పత్తి 7
కారుణ్య, డిపెండెంట్ నియామకాల్లో 12,553 మందికి ఉద్యోగాలు 8
కారుణ్య, డిపెండెంట్ నియామకాల్లో 12,553 మందికి ఉద్యోగాలు 9
కష్టపడుతాం... కంపెనీ అభివృద్ధిలో భాగస్వాములమవుతాం 10
సోలార్‌లో 200 మెగావాట్ల మైలురాయి దాటిన సింగరేణి 11
సింగరేణి వ్యాప్తంగా ఉత్సాహంగా వృక్షారోపణ్ అభియాన్ 12
ఏరియాలో నూతన ప్రారంభోత్సవాలు, వార్తలు 13
ఏరియాలో నూతన ప్రారంభోత్సవాలు, వార్తలు 14
దేశంలోనే మొదటి సారిగా జియోథర్మల్ విద్యుత్ ఉత్పాదనలోకి సింగరేణి 15
ఆన్‌లైన్ కోల్ వాషరీ వ్యర్థాల కొనుగోలుదారుల వివరాల స్వీకరణ 16

ముఖచిత్రం : సింగరేణి పనితీరు బాగుంది, ఇతర రాష్ట్రాలకు సింగరేణిని విస్తరించాలి : కేంద్ర బొగ్గు, రైల్వే, గనుల శాఖ సహాయమంత్రి శ్రీ రావుసాహెబ్ పాటిల్ దాన్వే
లోపలికవర్ : బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్, సోలార్ రంగాలలో సింగరేణి ప్రగతి ప్రశంసనీయం : కేంద్ర సహాయమంత్రి
మూడవ కవర్ : మహిళా సాధికారికతకు మారు పేరు వాసంతి క్రియేషన్స్
చివరి కవర్ : ప్రగతి పథంలో సింగరేణి – వార్తా చిత్రాలు

ఎడిటర్ – ఇన్ – చీఫ్ : శ్రీ కె.సూర్యనారాయణ, జి.ఎం. (సి.డి.ఎన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
కో–ఆర్డినేటింగ్ ఎడిటర్ : బి.మహేష్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : గణాశంకర్ పూజారి, సీనియర్ కమ్యూనికేషన్ ఆఫీసర్

## ఒక్కమాట....

బైక్ ఓవర్‌హాలింగ్ కోసం లక్ష్మయ్య షెడ్‌కి వచ్చాడు రాజేషం. అప్పటికే అక్కడకూసొని ఏదో రాసుకుంటున్న పోషం నన్నుచూసి 'దాదా' అని పలకరించాడు.

తాను ఎప్పుడు వచ్చినగానీ ప్రేమగా పలకరించే మెకానిక్ షెడ్ లక్ష్మయ్య మాత్రం ఎందుకోగని చిరాకుగా, పరధ్యానంగా కనిపించాడు. పక్కనే ఉన్న తన ఇంటికి, షెడ్డులోకి వస్తూ పోతూ చిన్న కొడుకు లోకేష్‌కు ఏదో సర్ది చెప్తున్నాడు.

"అరేయ్ వచ్చే ఏడాది నీకు బండి కొనిస్త లేరా! ఈ ఏడాది సైకిల్ కొనిస్త వాడుకో. ఈ ఏడాది మొత్తం కరోనాతోనే పాయే! ఈ పైసలన్ని ఖర్చులకే అయిపాయే! ఏమన్నా మిగిలి ఉంటే ఇయ్యకుందునా?" సముదాయిస్తున్నాడు లక్ష్మయ్య.

"నువ్వు అబద్ధం చెప్తున్నావ్! నీకాడ పెసలుంటయ్! తియ్యి" అన్నాడు ఇంటర్ చదివే చిన్నకొడుకు కిరణ్ కోపం, విసుగ్గా.

"అరే నమ్మవారా? ఇగో రాజేషం అంకుల్ వచ్చిండు అడుగు. రాజేశమన్నా నువ్వు చేప్పే!!

"ఏంటి లక్ష్మన్నా"

కాదే! ప్రతీఏడూ నా షెడ్డు బాగానే నడుస్తుందిగా! దినాం 10, 15 బండ్లు సర్వీసుకు వస్తుండే! దసరా, దీపావళి నాటికి, వర్కర్స్‌కి జీతాలు బోను పైసలు బాగానే మిగుల్తుండే. అంతకు ముందు ఏడాది మా పెద్దోనికి బండి కొనొచ్చిన ఈ ఏడాది ఈ చిన్నోనికి సుత కొనిస్త అన్న. కానీ చూడు! కరోనా వచ్చి మీరు రెండు నెల్లు మైన్లు బంద పెడితిరి! బయట తిరగొద్దు అని పోలీసోల్లు అంటే, మీరు బయటికి రాకపోతిరి. మీరే కాదు ఎవ్వలూ రాకపోతిరి, ఇగో ఆ కారణంతో ఈ ఏడిదిలో పావువంతు కూడా సంపాదన లేకపాయే! అందుకే అంటున్నా, ఈ ఏడాది సైకిల్ కొంట తీస్కో. ఇప్పుడు కరోనా తగ్గింది కదా! మళ్లీ సర్వీసింగుకి బళ్లు మా బాగానే వస్తున్నయి! వచ్చే ఏడు పైసలు బాగానే వస్తాయి గన్క బండి కొనిస్త పో! అంటున్న ఇగో ఎంతజెప్పిన వింటలేడు" అన్నాడు లక్ష్మయ్య.

"బిడ్డా లోకేష్ మీ నాయన చెప్పింది నిజమేరా భాయ్! కరోనాతో మీ నాయన లాంటి చిన్న చిన్నోళ్లే కాదు మా సింగరేణి లాంటి పెద్ద పెద్ద కంపెనీలు కూడా దిగాలు అయినయి. అంతకుముందు ఏడాది మేము 60 వేలు లాభాల బోనస్ తీస్కొన్నాం. పోయినా ఏడాది కరోనా తోని అమ్మకాలు పావుసగానికి పడిపోయినయి కనుక లాభాలు కూడా తక్కువగానే అచ్చినయి. ఈ తిప్పలు అందరియి. అర్థం చేస్కో బిడ్డా." అన్నాడు.

పిలగానికి కొంచెం అర్థమైనట్టే అనిపించింది! లోపాలికి పోయిండు నీరసంగా.

"అప్పుడు నేను పక్కకి తిరుగుడును కదా నా దోస్తు పోషం తాను రాసిన కాగితం జేబులకెళ్లి తీసి బరబర చించిండు" "ఏందది పోషమన్న" అని అడిగిన "కంపెనీ అబద్దాలు చెపుతోంది, లాభాలు తక్కువిచ్చింది" అని పేపరు ప్రకటన చేద్దామనుకున్నా, కానీ మీ మాటాలు ఇన్నాక అంతా సమజైందని! చించి పడేసిన అన్నాడు పోషం.

**జై సింగరేణి ! జైజై సింగరేణి !!**

కె.సూర్యనారాయణ
చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

ప్రచురణ : కమ్యూనికేషన్, ప్రజా సంబంధాల శాఖ, హైదరాబాద్. ఫోన్ : 040 – 23142151, ఎడిటర్ సెల్ : 94911 40128

# గడిచిన ఏడు నెలల్లో టర్నోవర్ రూ.14,067 కోట్లు, లాభాలు రూ.868 కోట్లు బొగ్గు ఉత్పత్తి 352 లక్షల టన్నులు, రవాణా 367 లక్షల టన్నులు





సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో గడిచిన ఏడు నెలల కాలంలో రూ. **14,067** కోట్ల అమ్మకాలు జరిపి, రూ.**868** కోట్ల లాభాలను ఆర్జించిందని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ప్రకటించారు. సింగరేణి వ్యాప్త బొగ్గు గనుల ప్రగతిపై సంబంధిత అధికారులతో గత నాలుగు రోజులుగా సమీక్షలు నిర్వహించిన అనంతరం సంస్థ ఆర్థిక విషయాలపై నవంబర్ 6వ తేదీ నాడు సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ నెల తో ముగిసిన తొలి ఏడు నెలల కాలంలో రూ. **8,537** కోట్ల అమ్మకాలు జరపగా, ఈ ఆర్థిక సంవత్సరంలో అదే కాలానికి **65** శాతం వృద్ధితో రూ. **14,067** కొట్ల అమ్మకాలు జరిపిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి కరోన విపత్కర పరిస్థితుల నేపథ్యంలో బొగ్గు అమ్మకాలు, రవాణా తగ్గడం తో రూ.**1129** కోట్ల నష్టాలను కంపెనీ చవి చూసిందని కానీ ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి ఏడు నెలల్లో కరోనా నివారణ చర్యలు ఫలించి బొగ్గు ఉత్పత్తి రవాణా, విద్యుత్ అమ్మకాలు కూడా పెరగడంతో గత ఏడాది పై **177**శాతం వృద్ధి తో రూ.**868** కోట్ల లాభాలను సాధించ గలిగామని వివరించారు.

**బొగ్గు అమ్మకాల లో 78 శాతం వృద్ధి, విద్యుత్ అమ్మకాలలో 18 శాతం వృద్ధి:**

బొగ్గు, విద్యుత్ అమ్మకాలు కలిపి గడిచిన ఏడు నెలల్లో సింగరేణి గత ఏడాది ఇదే కాలంలో సాధించిన దానిపై **65** శాతం అభివృద్ధిని కనపరచగా, బొగ్గు అమ్మకాలలో **78**శాతం వృద్ధి, విద్యుత్ అమ్మకాలలో **18**శాతం వృద్ధిని నమోదు చేసింది. గతేడాది తొలి ఏడు నెలల కాలంలో రూ.**6,678** కోట్ల బొగ్గు అమ్మకాలు జరపగా ఈ ఆర్థిక సంవత్సరంలో అదే కాలానికి **78**శాతం వృద్ధితో రూ.**11,855** కోట్ల విలువైన బొగ్గు అమ్మకాలు నిర్వహించింది. కాగా గత ఏడాది తొలి ఏడు నెలల్లో రూ.**1860** కోట్ల విద్యుత్ అమ్మకాలు జరగగా ఈ ఏడాది **18** శాతం వృద్ధితో రూ.**2182** కోట్ల విద్యుత్ అమ్మకాలు జరిపింది.

**పెరిగిన ఉత్పత్తి తో పెరుగుతున్న అమ్మకాలు, లాభాలు:** చైర్మన్ మరియు ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గత ఏడాది కాలంగా కంపెనీ వ్యాప్తంగా తీసుకుంటున్న కరోనా నివారణ చర్యలు, నిరంతరాయంగా నిర్వహిస్తున్న ఉత్పత్తి సమీక్షలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో తొలి ఏడు నెలల్లో సాధించిన బొగ్గు ఉత్పత్తి ,విద్యుత్ ఉత్పత్తి కన్న ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో సాధించిన అద్భుత వృద్ధి కారణంగా అమ్మకాలు లాభాలు కూడా గణనీయంగా పెరిగాయి.

గత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల కాలంలో కేవలం **220** లక్షల టన్నుల బొగ్గు ను ఉత్పత్తి చేసిన సింగరేణి సంస్థ ఈ ఏడాది అదేకాలానికి **60** శాతం వృద్ధితో **352** లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగలిగింది. అలాగే గత ఏడాది తొలి ఏడునెలల్లో **218** లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపిన సింగరేణి ఈ ఏడాది తొలి ఏడు నెలల్లో **68** శాతం వృద్ధితో **367** లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా గత ఏడాది అక్టోబర్ నెల వరకు **3,819** మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కాగా ఈ ఏడాది అక్టోబర్ నాటికి **39** శాతం వృద్ధి తో **5291** మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసి రాష్ట్ర అవసరాలకు అందించడం జరిగింది.

**ఈ ఏడాది చరిత్రలోనే అత్యధిక టర్నోవర్ లాభాలు:** దేశ రాష్ట్ర విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ తన శక్తి మేర సాధ్యమైనంత ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేస్తూ అవసరమైన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అందజేస్తోందని, ఇదే ఒరవడితో మిగిలి ఉన్న ఐదు నెలల కాలంలోకూడా గరిష్ట స్థాయిలో బొగ్గు ఉత్పత్తి చేయనున్నామని, దేశ విద్యుత్ అవసరాలను తీర్చడమే ప్రధానలక్ష్యంగా సింగరేణి కుటుంబం మొత్తం అంకితభావంతో పనిచేస్తోందని ఆయన వివరించారు.



# మన థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయ స్థాయిలో పలు అవార్డులు







మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద నిర్మించిన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (2×600 మెగావాట్లు) తన అత్యుత్తమ పనితీరు, చక్కని ప్లాంటు నిర్వహణ పద్ధతులకు జాతీయ స్థాయి గుర్తింపునందుకుంది. ప్రతిష్ఠాత్మక మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ వారు దక్షిణ భారత స్థాయిలో నిర్వహించిన సదస్సుల్లో పలు అవార్డులను ప్రకటించి అందజేశారు. వీటిలో అత్యంత పొదుపుగా నీటిని వాడుతున్నందుకు వాటర్ ఎఫిషియెన్సీ ప్లాంట్ అవార్డు, ప్లాంటు నిర్వహణకు గుర్తింపుగా బెస్ట్ పవర్ ప్లాంట్ పెర్ఫార్మర్ అవార్డు, ఎప్పటికప్పుడు ఫ్లైయాష్ ను సద్వినియోగం చేస్తూ పర్యావరణానికి తోడ్పడుతున్నందుకు బెస్ట్ ఫ్లైయాష్ యుటిలైజేషన్ అవార్డు లను మన ప్లాంటు దక్కించుకుంది. దేశంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి సంస్థకు ఈ అరుదైన గౌరవం దక్కడం విశేషం. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం 90 శాతం పైగా పి.ఎల్.ఎఫ్. సాధిస్తూ దేశంలో 25 అత్యుత్తమ ప్లాంట్ల జాబితాలో ఈ ఏడాది 6వ స్థానంలో నిలవడం సంతోషకరమని, దీనితో పాటు పలు రకాల అత్యుత్తమ నిర్వహణ పద్ధతులకు 3 అవార్డులు రావడం హర్షణీయమని, ఇదే ఒరవడితో ఇకపై మరిన్ని విజయాలు సాధించాలని సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ తన అభినందనలు తెలిపారు.

**వాటర్ ఎఫిషియెన్సీ ప్లాంట్ అవార్డు:** సాధారణంగా 500 మెగా వాట్ల అంతకు ఎక్కువ స్థాయి గల థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఒక మెగా వాట్ విద్యుత్ ఉత్పాదనకు 3 క్యూబిక్ మీటర్ల వరకు నీటిని వినియోగించవచ్చని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వారి నిబంధనలు ఉన్నాయి. కాగా, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో గల ప్రత్యేక ఏర్పాట్లు, చర్యల కారణంగా ఈ నీటి వినియోగం 2.3 క్యూబిక్ మీటర్ల వరకు మాత్రమే ఉంటోంది. ముంబయిలో జరిగిన మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ వారు ఈ ప్రత్యేకతను గుర్తిస్తూ దక్షిణ భారత దేశంలో గల 500 మెగావాట్లు అంతకుమించిన థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అత్యంత పొదుపుగా నీటిని వాడుతున్న సంస్థగా ఎస్టీపీపీని గుర్తించి అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును సెప్టెంబర్ 1వ తేదీ నాడు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ప్రకటించి అందజేశారు.

**బెస్ట్ పవర్ ప్లాంట్ పెర్ఫార్మర్ అవార్డు:** దక్షిణ భారతదేశంలో 500 మెగావాట్లు అంతకన్నా ఎక్కువ సామర్థ్యం గల థర్మల్ విద్యుత్ కేంద్రాలలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అత్యుత్తమ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగంలో అత్యుత్తమ ప్లాంట్‌గా ఎంపికైంది. ఈ విభాగంలో సుమారు వంద ప్రభుత్వ మరియు ప్రైవేటు థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్లాంట్ లో మొదటినుండి అత్యుత్తమమైన ఆపరేషన్ మరియు మెయింటినెన్స్ పద్ధతులు అవలంభిస్తోంది. ఈ విభాగంలో అత్యంత సాంకేతికతను వినియోగించడంతో పాటు క్రమం తప్పకుండా ఓవర్ హాలింగ్ నిర్వహణ, ప్లాంటు నిర్వహణ మొత్తం ఇన్‌ఫర్మేషన్‌తో అనుసంధానం చేయడం వంటి చర్యలు చేపట్టడం ద్వారా పలుమార్లు 90 శాతం పైబడి పి.ఎల్.ఎఫ్. సాధించిందని ఇవి ఆదర్శప్రాయంగా ఉన్నాయని నిర్వాహకుల తరపున సల్మాన్ మార్కర్ ప్రకటించారు.

**బెస్ట్ ఫ్లైయాష్ యుటిలైజేషన్ అవార్డు:** సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లైయాష్ ను ప్రధానంగా సిమెంటు కంపెనీలకు రవాణా చేస్తోంది. 2020-21లో విడుదలైన 16.86 లక్షల టన్నుల ఫ్లైయాష్ మొత్తాన్ని సిమెంటు కర్మాగారాలకు రవాణా చేయడం ద్వారా 107 శాతం ఫ్లైయాష్ వినియోగంతో దక్షిణ భారతదేశంలోనే నెంబర్ 1 థర్మల్ విద్యుత్ కేంద్రంగా నిలిచింది. దీనికి గుర్తింపుగా మిషన్ ఎనర్జీ ఫౌండేషన్ వారు గోవాలో జరిగిన సమావేశంలో దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ ఫ్లైయాష్ వినియోగ థర్మల్ ప్లాంటుగా అవార్డును ప్రకటించి డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ డి.సత్యనారాయణ రావు కు అందజేశారు.



# కోవిడ్‌పై పోరుకు రూ.71 కోట్లకు పైగా వెచ్చించిన సింగరేణి





దేశంలో కరోనా కరాళ నృత్యం చేస్తున్న వేళ... ప్రాణాలకు తెగించి దేశ ఇంధన అవసరాల కోసం శ్రమిస్తున్న సింగరేణి కార్మికుడికి యాజమాన్యం అభయమిచ్చింది. దేశంలో అంధకారం అలముకోకుండా చూస్తున్న శ్రామికుల కుటుంబాల్లో కరోనా మూలంగా చీకట్లు కమ్ముకోకుండా ఉండేందుకు కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కరోనా మహమ్మారి సింగరేణీయులను కబళించకుండా చూసేందుకు సంస్థ సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ పలు సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాదిన్నర కాలంగా సింగరేణీయుల ఆరోగ్య భద్రత తన బాధ్యతగా ఆయన తీసుకున్న నిర్ణయాలు ఉద్యోగుల్లో భరోసాను నింపాయి.

## ఏడాది క్రితమే అప్రమత్తం. రూ.3.15 కోట్లతో రాపిడ్ టెస్టు కిట్ల కొనుగోలు

గతేడాది మార్చి నెలలో కరోనా మొదటి దశ వ్యాప్తి సమయంలోనే సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల భద్రత కోసం కీలక నిర్ణయాలు తీసుకుంది. వీలైనన్ని ఎక్కువ పరీక్షలు నిర్వహించడం ద్వారా రోగులను సత్వరమే గుర్తించి సకాలంలో వారికి చికిత్స అందించడం ద్వారా కోవిడ్ నియంత్రణ సాధ్యమన్న ఉద్దేశంతో రూ.3.15 కోట్లతో 2,22,750 రాపిడ్ యాంటిజెన్ పరీక్షల కిట్లను కొనుగోలు చేసింది. వీటితో సుమారు 1,83,212 మంది సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు, కాంట్రాక్టు కార్మికులకు పరీక్షలు నిర్వహించింది. ముందు జాగ్రత్తగా భూగర్భ గనులను దాదాపు మూడు నెలలు మూసివేసింది. ఓపెన్ కాస్టు గనుల్లో భౌతిక దూరం పాటించడంపై, సానిటైజేషన్‌పై ప్రత్యేక దృష్టిసారించింది. అనంతరకాలంలో విద్యుత్ అవసరాల కోసం బొగ్గు ఉత్పత్తిని చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నమైన తరుణంలో కార్మికుల ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్క ఉద్యోగి కుటుంబానికి ఉచితంగా మాస్కులను, శానిటైజర్లను పంపిణీ చేశారు.

## 1,142 అత్యవసర కేసులకు రూ.58 కోట్లతో కార్పోరేట్ వైద్య సేవలు

కరోనా ఉధృతి పెరిగిన నేపథ్యంలో 2020 ఆగస్టు మొదటివారంలో సంస్థ సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కంపెనీ ఆసుపత్రులలో కరోనా రోగుల కోసం ప్రత్యేక వార్డులకు అదనంగా మరిన్ని వార్డులను అందుబాటులోకి తీసుకురావాలని, క్వారంటైన్ కేంద్రాలను నెలకొల్పాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా ప్రస్తుతం 1,578 బెడ్లతో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.43 లక్షలు వెచ్చించారు. సింగరేణి క్వారంటైన్ సెంటర్లో చికిత్స పొందేవారి కోసం ఆక్సీమీటర్‌తో సహా మొత్తం 18 వస్తువులతో కూడిన క్వారంటైన్ కిట్లను రూ.80 లక్షలతో కొనుగోలు చేశారు. రూ.5.5 కోట్లతో రెమిడిస్‌వేర్, ఫెవిపెరావిర్ తదితర ఔషధాలను సమకూర్చారు. కోవిడ్ బాధితులకు పౌష్టికాహారం అందించేందుకు రూ.1.5 కోట్లను వెచ్చించారు. కోవిడ్ చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రులతో ఒప్పందం చేసుకున్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న 1,142 మంది సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులను కార్పోరేట్ ఆసుపత్రులకు తరలించి రూ.58 కోట్ల విలువైన వైద్య సేవలు అందించారు. కోవిడ్ బారిన పడిన ఉద్యోగులకు ప్రత్యేకంగా 14 రోజుల పాటు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేశారు. కోవిడ్ తో మరణించిన 96 మంది ఉద్యోగుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. కోవిడ్ విధులు నిర్వర్తిస్తున్న వైద్యులు, సిబ్బంది మనోధైర్యాన్ని పెంచేందుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక నగదు ప్రోత్సాహకాన్ని ఇస్తున్నారు.





**కాంట్రాక్టు పద్ధతిలో వైద్యుల నియామకం, రూ.3.15 కోట్లతో వెంటిలేటర్ల కొనుగోలు:** కంపెనీ ఆసుపత్రులలో కోవిడ్ చికిత్స మూలంగా ఇతర వైద్య సేవలకు అంతరాయం కలగొద్దన్న సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు కోవిడ్ వైద్య సేవల కోసం రూ.2 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా 35 మంది సీనియర్ వైద్యులను, 126 మంది నర్సులను, 260 మంది సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. గత మూడు నెలలుగా రెండో దశ కోవిడ్ వ్యాప్తి తీవ్రంగా ఉండటంతో సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ మరిన్ని సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. వైద్యుల కొరత, పారామెడికల్ సిబ్బంది కొరతను అధిగమించడానికి స్థానిక జీఎంలు తాత్కాలిక పద్ధతిన నియామకాలు చేపట్టడానికి ఆదేశాలు జారీ చేశారు. రూ.3.15 కోట్లతో వెంటిలేటర్లు, ఇతర అత్యవసర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు.

**ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు:** దేశంలో ఆసుపత్రులలో బెడ్లు దొరక్క పేషెంట్లు అవస్థలు పడుతున్న సంఘటనలను దృష్టిలో ఉంచుకుని సింగరేణి ఆసుపత్రులలో బెడ్ల సంఖ్యను పెంచాలన్న సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ సూచనలు సత్ఫలితాన్నిచ్చాయి. కార్పోరేట్ ఆసుపత్రులలోనూ సింగరేణి ఉద్యోగులకు బెడ్లకు కొరత రాకుండా సమీక్షించారు. దీంతో ఇప్పటి వరకు ఏ ఒక్క ఉద్యోగికి ఇబ్బంది ఎదురుకాకపోవడం విశేషం. దేశంలో ఆక్సిజన్ కొరతతో వేల మంది రోగులు మృతి చెందుతున్న నేపథ్యంలో సింగరేణి ఆసుపత్రులలో ఏ ఒక్క ఉద్యోగి ఆక్సిజన్ కొరతతో ఇబ్బంది పడొద్దన్న ఉద్దేశంతో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆక్సిజన్ సిలిండర్లకు అదనంగా 370 సిలిండర్లను కొనుగోలు చేసింది. దీని కోసం రూ.1.18 కోట్లు వెచ్చింది. ముందుముందు ఆక్సిజన్ కొరత తలెత్తకుండా చూసేందుకు కంపెనీ వ్యాప్తంగా రూ.3.6 కోట్లతో ఐదు ఆసుపత్రులలో ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసింది.

**సింగరేణీయులందరికీ వ్యాక్సినేషన్:** ఉద్యోగులకు కోవిడ్ వ్యాక్సినేషన్ పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. దేశం మొత్తం వ్యాక్సినేషన్ కు ఇబ్బందులు పడుతున్న సమయంలో సింగరేణీయులందరికీ త్వరిత గతిన వ్యాక్సినేషన్ పూర్తిచేయించాలన్న ఉద్దేశంతో సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖరరావుకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. దీంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సింగరేణి ఆసుపత్రులలో ఉద్యోగులకు వ్యాక్సినేషన్ సకాలంలో ప్రారంభమైంది. మొదటి డోసులో 97,640 మందికి, రెండవ డోసులో 65,722 మందికి (ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబీకులు, కాంట్రాక్టు సిబ్బంది) వ్యాక్సినేషన్ పూర్తయింది. అంతేకాకుండా కోవిడ్ కట్టడిపై ప్రతీ 15 రోజులకు ఒకసారి సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ వీడియో కాన్ఫరెన్సులో సమీక్షిస్తూ డైరెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఒకవైపు దక్షిణ భారత దేశంలో బొగ్గు కొరతతో విద్యుత్ సంక్షోభం తలెత్తకుండా ఉండేందుకు బొగ్గు ఉత్పత్తి, సరఫరా తగ్గకుండా చూస్తూనే మరోవైపు బొగ్గు ఉత్పత్తి కోసం శ్రమిస్తున్న కార్మికుడిని కాపాడుకుంటూ ముందుకుసాగారు. సీఎండీ మార్గదర్శకాలకు అనుగుణంగా డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్లు కోవిడ్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు.



**సత్ఫలితాలిచ్చిన చర్యలు.. కేవలం 63 యాక్టివ్ కేసులు:** కరోనా కట్టడికి సింగరేణి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. మొత్తం 1,83,212 మందికి పరీక్షలు నిర్వహించగా 21,290 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. వీరికి సింగరేణి వ్యాప్తంగాఉన్న ఆసుపత్రులలో, క్వారంటైన్ కేంద్రాలతో చికిత్స అందించగా 21,013 మంది పూర్తిగా కోలుకున్నారు. ప్రస్తుతం కేవలం 63 మంది మాత్రమే కోవిడ్ చికిత్స పొందుతున్నారు. మొత్తంమీద 43 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థలో ప్రస్తుతం యాక్టివ్ కేసులు 63 మాత్రమే ఉన్నాయి.

**సింగరేణి వ్యాప్తంగా మెగా వ్యాక్సినేషన్:** సింగరేణి కార్మికులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వ్యాక్సినేషన్ మంజూరు చేసిన వెంటనే సింగరేణి వ్యాప్తంగా తాము తలపెట్టిన మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తి స్థాయిలో విజయవంతమైంది. ఇందులో మొదటి డోసులో 97,640 మందికి, రెండవ డోసులో 65,722 మందికి కార్మికులు వ్యాక్సినేషన్ చేయించుకున్నారు. సింగరేణి వ్యాప్తంగా 12 ఏరియాలో కార్మికులకు అందుబాటులో సింగరేణి వైద్య విభాగానికి చెందిన 56 మంది డాక్టర్లు, 300 మందికి పైగా వైద్యసిబ్బంది తో ఏర్పాటు చేసిన 40 సెంటర్లలో కార్మికులు ఉత్సాహంగా ముందుకొచ్చి వ్యాక్సినేషన్ చేయించుకున్నారు.

దేశవ్యాప్తంగా ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో చేపట్టని విధంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తమ కార్మికులందరికీ వ్యాక్సిన్ వేసే ప్రక్రియను మెగా క్యాంపుల ద్వారా నిర్వహిచింది. దీనిపై ఉద్యోగులు సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కి, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.







# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో తొలి ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్ ప్రారంభం





కరోనా విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ కోసం ఇతరులపై ఆధారపడకుండా సొంతగా ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలన్న సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ సూచన మేరకు డైరెక్టర్ (ఫైనాన్స్, పి&పి, పర్సనల్) శ్రీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని సింగరేణి వ్యాప్తంగా 5 ప్లాంట్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. కరోనా క్లిష్ట సమయంలో సింగరేణీయులు ఎవరికి ఆక్సిజన్ కొరతతో ప్రాణాప్రాయ పరిస్థితి ఏర్పాడకూదన్న ఉద్దేశంతో ముందు జాగ్రత్తగా వీటిని ఏర్పాటు చేశారు. సుమారు 3.5 కోట్ల రూపాయల వ్యయంతో వీటిని నెలకొల్పడం జరిగింది. కార్మికుల ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆక్సిజన్ ప్లాంటులు ఏర్పాటు చేయడం పట్ల కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు సింగరేణి యాజమాన్యంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

**5 ఏరియా ఆసుపత్రులలో ఆక్సిజన్ ప్లాంటుల ఏర్పాటు:** ఈ ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలను కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో, భూపాలపల్లి ఏరియా ఆసుపత్రిలో, రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో, బెల్లంపల్లి ఏరియా, రామగుండం-1 ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు. ప్రతీ ప్లాంటు నిమిషానికి 200 లీటర్లు (12 క్యూబిక్ లీటర్ల సామర్థ్యం తో) అనగా రోజుకు 40 సిలిండర్ల పరిమాణం ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయగలుగుతుంది.

కరోనా సమయంలో ప్రతీ కంపెనీ ఆసుపత్రిలో రోజుకు సుమారు 45 నుండి 60 వరకు ఆక్సిజన్ సిలిండర్‌ల అవసరం ఏర్పడుతోంది. ఇప్పటివరకు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి హైదరాబాద్, చంద్రాపూర్ నుండి ఆక్సిజన్ ను తెప్పిస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ ప్లాంటులు ఏర్పాటు చేసినందున ఆక్సిజన్ కోసం ఇతరులపై ఆధార పడవలసిన అవసరం లేకుండా పోతుంది. ప్లాంట్ నిర్మాణం తో పాటు రెండేళ్ల మెయింటినెన్స్ కలిపి ఒక్కొక్క ప్లాంటును 35 లక్షల రూపాయలతో వీటిని నెలకొల్పారు.

రామగుండం ఏరియా ఆసుపత్రిలో గంటకు 45 క్యూబిక్ మీటర్ల ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్లాంటును, ఫిల్లింగ్ స్టేషన్ ను కూడా ఏర్పాటు చేశారు.



ప్రాణ వాయువు కొరత రాకూడదన్న ఉద్దేశంతో సంస్థ ఛైర్మన్ కంపెనీలో స్వంతగా ఆక్సిజన్ ప్లాంటులు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో వీటిని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశాము. మన దేశంలో ఆక్సిజన్ ప్లాంటుల కొరత తీవ్రంగా ఉన్నందున సప్లై దారునితో మాట్లాడి ప్లాంటు విడిభాగాలను టర్కీ దేశం నుండి తెప్పించడం జరిగింది. వీటి నిర్మాణానికి ఏరియా జి.ఎం.లు పూర్తి స్థాయిలో కృషి చేశారు. ఆసుపత్రులలో పేషెంటు ఉన్న బెడ్ వరకు పైపు లైన్ ద్వారా ఆక్సిజన్ సరఫరాకు ఏర్పాటు చేయడం జరిగింది. – శ్రీ ఎన్.బలరామ్, డైరెక్టర్





# ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాకు నుండి ఈ ఏడాది మార్చి కల్లా బొగ్గు ఉత్పత్తి





ఒడిశా రాష్ట్రంలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాకు నుండి ఈ ఆర్థిక సంవత్సరం చివరికల్లా (మార్చి) బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కానుంది. సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ తీసుకున్న ప్రత్యేక కృషి చొరవ కారణంగా భూసేకరణ, పర్యావరణ అనుమతులు లభించడంతో పాటు ఇటీవల నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా స్థానికులు సింగరేణి బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. దీనితో నైనీ బ్లాకులో బొగ్గు తవ్వకానికి రంగం సిద్ధమైంది. దాదాపు 4 కంటిన్యూయస్ మైనర్‌లు మరియు షవల్ & డంపర్ కాంబినేషన్‌తో ఈ గని నుండి ఏడాదికి 100 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ తొలి ఏడాదిలో మాత్రం 10 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయనున్నారు.

ఒడిశా రాష్ట్రంలో నైనీ బ్లాకుకు సమీపంలో గల జిల్లా కేంద్రం అంగూల్ లో సింగరేణి ఒడిశా కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు సుదీర్ఘ కాలం నైనీ బ్లాకు సాధనకు కృషి చేసిన శ్రీ సి.హెచ్.విజయరావును అడ్వైజర్‌గా నియమించడంతో పాటు జనరల్ మేనేజర్ శ్రీ సురేష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఆర్.పి.చౌదరితో పాటు మరికొంతమంది సిబ్బందిని సింగరేణి నియమించింది. ఇప్పటికే నైనీ బ్లాకులో డ్రిల్లింగ్ పనులు పెద్దఎత్తున సాగుతున్నాయి. బొగ్గు ఉత్పత్తి తర్వాత బొగ్గు గ్రేడు, నాణ్యతల విశ్లేషణ చేయడం కోసం 2 కోట్ల రూపాయలతో అత్యాధునిక బొగ్గు విశ్లేషణ (కోల్ అనలిటికల్) కూడా ఇక్కడ నిర్మించారు.

**డైరెక్టర్ల సారథ్యంలో ఉన్నత స్థాయి అధికారుల బృందం పర్యటనలు:**

సింగరేణి సి అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, ఫైనాన్స్ మరియు పర్సనల్) శ్రీ ఎన్.బలరామ్ సారథ్యంలో అడ్వయిజర్ (మైనింగ్) శ్రీ డి.ఎన్.ప్రసాద్, ఇ.డి. (కోల్ మూమెంట్) శ్రీ జె.ఆల్విన్, అడ్వయిజర్ (నైనీ) శ్రీ విజయరావు, జి.ఎం. నైనీ శ్రీ ఎం.సురేష్, డి.జి.ఎం. రవీంద్ర పి.చౌదరీ, డి.జి.ఎం. (మార్కెటింగ్) మారేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఇటీవల ఒడిశా రాజధానిలో పర్యటించారు. ఇప్పటికే సింగరేణి సంస్థ చేపట్టిన నైనీ బొగ్గు బ్లాకు 2వ దశ అనుమతులతో పాటు, కొత్తగా చేపట్టనున్న 'న్యూ పాత్రపాద' భారీ బొగ్గు బ్లాకుకు సంబంధించిన పలు అనుమతుల కోసం ఈ అధికారుల బృందం ఒడిశా రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బిష్ణు పాద సేథి ని, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీ సిసిర్ కుమార్ రాథో ను కలిసి విన్నవించారు. అలాగే కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించిన మరో బ్లాకు 'న్యూ పాత్రపద'కు సంబంధించిన భూసేకరణ ఇతర అనుమతులను త్వరగా మంజూరు చేయాలని కోరారు. సింగరేణి అభ్యర్థనకు ఒడిశా ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు.

**2 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన బొగ్గు విశ్లేషణ (కోల్ అనలిటికల్) కేంద్రం ప్రారంభం :**

కాగా నైనీ బ్లాకుకు అనుబంధంగా అంగూల్ జిల్లా కేంద్రానికి సమీపంలో సింగరేణి సంస్థ 2 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన బొగ్గు విశ్లేషణ కేంద్రాన్ని డైరెక్టర్ (పి అండ్ పి, ఫైనాన్స్ మరియు పర్సనల్) శ్రీ ఎన్.బలరామ్ ప్రారంభించారు. ఈ కేంద్రంలో అత్యాధునిక బొగ్గు విశ్లేషణా యంత్రాలను కంపెనీ ఏర్పాటు చేసింది. నైనీ బ్లాకు ప్రదేశంలో బొగ్గు తవ్వకాలకు ముందు పూర్తిస్థాయి డ్రిల్లింగ్ చేసి, బొగ్గు గ్రేడు, నాణ్యత, బొగ్గు పొరల విస్తృతి తదితర అంశాలను గుర్తించడానికి ఈ బొగ్గు విశ్లేషణ కేంద్రంలో జరిపే డ్రిల్లింగ్ కోర్ పరీక్షలు ముఖ్య భూమిక పోషిస్తాయి.

**ఒడిశా బ్లాకులను కలుపుతూ కొత్త రైలు మార్గానికి సింగరేణి నేతృత్వంలో సన్నాహాలు:**

ఒడిశా రాష్ట్రంలో సింగరేణితో పాటు మరో 5 ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు కూడా తాల్చేరు కోల్‌ఫీల్డ్స్‌లో బొగ్గు బ్లాకులను కేటాయించారు. వీరిలో సింగరేణి సంస్థ అందరికన్నా ముందు బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనుంది. ఇతర సంస్థలు కూడా మరో రెండు, మూడేళ్లలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త బొగ్గు బ్లాకులను కలుపుతూ ఒక రైలు మార్గ నిర్మాణానికి సింగరేణి చొరవతో మహానది కోల్ రైల్వే లిమిటెడ్ అనే ఒక జాయింట్ వెంచర్ సంస్థను ఏర్పాటు చేశారు. సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్.చంద్రశేఖర్ సారథ్యంలో ఉన్నతాధికారుల బృంధం ఇటీవల ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లో భాగస్వామ్య కంపెనీలతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. రైలు మార్గ నిర్మాణాన్ని త్వరగా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించాలని, అవసరమైతే అందరి భాగస్వామ్యంతో రైలు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించారు.

# కారుణ్య, డిపెండెంట్ నియామకాల్లో



శ్రీరాంపూర్ ఏరియాలో




కొత్తగూడెంలో



రామగుండం - 1 లో




మణుగూరులో



ఇల్లందులో



రామగుండం-3/అడ్రియాలలో - 2 లో




మందమర్రిలో

# 12,553 మందికి ఉద్యోగాలు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖరరావు గారి సూచన మేరకు సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారి ఆదేశంపై సింగరేణి లో డిపెండెంట్, కారుణ్య నియామకాల ద్వారా అర్హులైన వారసులకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతోంది. 2014 నుండి ఇప్పటి వరకూ డిపెండెంట్, కారుణ్య నియామకాల కింద 13,807 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇందులో కారుణ్య నియామక ప్రక్రియ కింద ఇప్పటి వరకూ 83 మెడికల్ బోర్డులు నిర్వహించగా 9,697 మంది కార్మికులు అన్‌ఫిట్ కాగా వీరి స్థానంలో దరఖాస్తు చేసిన వారసులు 7,097 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసింది. అలాగే డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కింద 2014 నుండి 5,042 మందికి ఉద్యోగాలను కల్పించడం జరిగింది. ప్రతీ నెలా 170 నుండి 200 మందికి కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్నారు. దీనిపై వారసులు తమ సంతోషం ప్రకటిస్తున్నారు. వారసత్వ ఉద్యోగ నియాక ప్రక్రియను చాలా వేగవంతంగా పూర్తిచేసి అతి తక్కువ కాలంలో తమకు అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చిన యాజమాన్యానికి తమ ధన్యవాదాలు తెలుపుతున్నారు.



### కారుణ్య మరియు డిపెండెంట్ ఉద్యోగ నియామకాలు

| క్రమ సంఖ్య | సంవత్సరం | ఇచ్చిన కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగాలు |
|---|---|---|
| 1 | 2014 | 674 |
| 2 | 2015 | 1,989 |
| 3 | 2016 | 783 |
| 4 | 2017 | 934 |
| 5 | 2018 | 1,663 |
| 6 | 2019 | 2,998 |
| 7 | 2020 | 1,661 |
| 8 | 2021 (నవంబర్) | 1,831 |
| | మొత్తం | 12,553 |



బెల్లంపల్లిలో



రామగుండం-2 లో



భూపాలపల్లిలో



కార్పొరేట్‌లో

# కష్టపడతాం... కంపెనీ అభివృద్ధిలో భాగస్వాములమవుతాం



నాపేరు రామంజనేయులు, మా నాన్న పేరు పోషయ్య, ఆర్.జి.-2 ఏరియాలో 7 ఎల్.పి. సపోర్ట్‌మెన్ గా పనిచేసేవారు. అతనికి అనారోగ్య కారణాలతో అన్‌ఫిట్ కావడం వలన కారుణ్య నియామకాల కింద నాకు ఈ జాబ్ వచ్చింది. నా కు ఈ జాబు రావడానికి సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నేను నా ఉద్యోగాన్ని (శాయశక్తుల) కంపెనీకి లాభం చేకూర్చేవిధంగా, డ్యూటీలు మానకుండా చేస్తాను. ఎల్లవేళల కంపెనీకి ఋణపడి ఉంటానని తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.



నా పేరు ఎన్.సతీష్ కుమార్, మా నాన్న పేరు నాగుల వెంకట్ పి.వి.కె.-5లో ట్రామర్‌గా పనిచేస్తూ అనారోగ్య కారణాల వలన గనిలో పనిచేయలేక మెడికల్ బోర్డుకి అప్లికేషన్ పెట్టుకొని వైద్యుల పరిశీలన అనంతరం అన్‌ఫిట్ అయినారు. ఆ తర్వాత కారుణ్య ఉద్యోగం కింద సింగరేణిలో ఉద్యోగం లభించింది. ఈ పథకాన్ని పెట్టినందుకు ముఖ్యమంత్రి శ్రీ కె.సి.ఆర్. గారికి, సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ఎంత కష్టమైనా మా నాన్నగారు చేసినట్టుగానే చాలా బాధ్యతతో పని చేస్తాను.



నా పేరు నవీన్‌కుమార్, మా నాన్న పేరు మధునయ్య, 7 ఎల్.ఇ.పి. మైన్‌లో 34 సంవత్సరాలుగా పనిచేసి కంపెనీకి సేవలందించాడు. ఆరోగ్యం బాగలేకపోవడం వలన మా నాన్న అన్‌ఫిట్ అయ్యారు. తర్వాత నాకు కారుణ్య నియామకం కింద ఈ ఉద్యోగం లభించింది. ఇలాంటి గొప్ప సంస్థలో అవకాశం కల్పించిన యాజమాన్యానికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.



నా పేరు సంధ్యరాణి, మా నాన్న పేరు మటుగు సాంబయ్య ఆర్.జి.-2లో పనిచేసేవారు. మా నాన్న అన్‌ఫిట్ కావడం వలన కారుణ్య నియామకం కింద ఈ జాబు వచ్చింది. సింగరేణిలో ఉద్యోగం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. మా నాన్న అనారోగ్య కారణాల వలన అన్‌ఫిట్ అయ్యారు. సి.ఎం. కె.సి.ఆర్., సంస్థ ఛైర్మన్ గారికి, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.



నా పేరు కొర్మి సుకన్య, నేను 2019 సం॥లో కారుణ్య నియామకం ద్వారా సింగరేణిలో చేరాను. 240 మస్టర్లను కూడా పూర్తి చేసాను. ఇటీవల ఇచ్చిన ఇంటర్నల్ నోటిఫికేషన్ ద్వారా నేను నా చదువుకు తగ్గ ఉద్యోగం కోసం పరీక్ష రాసి అర్హత సాధిస్తాను. అమ్మాయిలకి బొగ్గు కంపెనీలో ఉద్యోగాలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. నాకు సింగరేణిలో పని కల్పించడమే కాకుండా నా చదువుకు తగిన ఉద్యోగం చేసే అవకాశం ఇచ్చినందుకు సి&ఎం.డి. గారికి చాలా ఋణపడి ఉంటాను.



నా పేరు అకెంత సతీష్ కుమార్, తండ్రి ఐలయ్య, ఆర్.కె.పి. ఓ.సి.లో పనిచేసారు. అనారోగ్య కారణాల వలన గని లోపల పనిచేయలేక మెడికల్ బోర్డుకి పెట్టుకొని అన్‌ఫిట్ అయ్యాడు. మా నాన్న అన్‌ఫిట్ అయినాక కుటుంబ ఆర్థికస్థితి ఎలా ఉంటుందో అనుకున్నాను, కానీ కంపెనీ వారు చాలా త్వరగా నాకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. దానితో నేను నా కుటుంబ చాలా సంతోషిస్తున్నాము. సి.ఎం. కె.సి.ఆర్. గారికి, సి&ఎం.డి. శ్రీధర్ కు ధన్యవాదలు తెలుపుకుంటున్నాను.



నా పేరు తిప్తం మహేష్, తండ్రి పేరు తిప్తం మల్లయ్య, సింగరేణిలో 32 సం॥లుగా పనిచేశారు. అనారోగ్య కారణాల వలన మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయినారు. అన్‌ఫిట్ అయిన తర్వాత ఉద్యోగం రావడానికి ఎన్ని రోజులు పడుతుందా అని భయపడ్డాను. కానీ మాకు నియామక పత్రాలు త్వరగా ఇవ్వడానికి సింగరేణి అధికారులు చాలా కృషి చేశారు. నేను వారందరికీ ఎంతో ఋణపడి ఉంటాను. సి.ఎం. కె.సి.ఆర్. గారికి, సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



నా పేరు గోలి రవళి, మా నాన్న పేరు అశాలు కంపెనీలో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో అన్‌ఫిట్ అయ్యాడు. కారుణ్య నియామకం కింద కంపెనీలో ఉద్యోగం వచ్చింది. మా ఇంట్లో నేనే పెద్ద కూతుర్ని, ఇప్పుడు నా కుటుంబ బాధ్యతలను నేను తీసుకున్నాను. ఎంతో శ్రద్ధగా విధులు నిర్వహిస్తానని తెలియజేస్తున్నాను. మా నాన్న గారు మెడికల్ అన్‌ఫిట్ అయిన వెంటనే చాలా త్వరగా నాకు ఈ ఉద్యోగం ఇచ్చినందుకు నేను, నా కుటుంబం ఎప్పటికి సింగరేణికి ఋణపడి ఉంటాము.



నా పేరు ఎమ్.ఎ.ఖాదర్, మా నాన్న పేరు అబ్దుల్ బాజీర్ కరోనా సమయంలో అన్‌ఫిట్ అయినారు. అయినా కూడా కంపెనీ అధికారులు చాలా త్వరగా మాకు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. నేను నా విధులను చాలా శ్రద్ధగా, ఎంతో బాధ్యతతో నిర్వహిస్తాను. నాకు కంపెనీలో పనిచేసే అవకాశం ఇచ్చినందుకు సి.ఎం. కె.సి.ఆర్. గారికి, సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి ధన్యవాదాలు.



నా పేరు తుపాకుల నాగరాజు, మా మామగారి పేరు చుక్కల కిష్టయ్య, ఓ.సి.పి. సి.హెచ్.పి.లో కన్వేయర్ ఆపరేటర్‌గా పనిచేసేవాడు. ఆయనకి అనారోగ్య సమస్యలు ఉండడం వలన కారుణ్య ఉద్యోగ నియామకం కింద నాకు సింగరేణిలో పని కల్పించారు. నాకు ఇలాంటి గొప్ప సంస్థలో పనిచేసే అవకాశం కల్పించినందుకు సి.ఎం. గారికి, సంస్థ సి&ఎం.డి. గారికి ఎంతగానో ఋణపడి ఉంటాను.

# సోలార్ లో 200 మెగావాట్ల మైలురాయి దాటిన సింగరేణి





**సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ ప్రత్యేక చొరవతో సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్లలో ఇప్పటికే 172 మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణం పూర్తయి విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా, తాజాగా కొత్తగూడెం లో నిర్మించిన 37 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ప్రారంభించడంతో సింగరేణి సంస్థ తన సోలార్ ఉత్పాదనలో 200 మెగావాట్ల మైలురాయిని విజయవంతంగా దాటింది. సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎన్.బలరామ్ (ఫైనాన్స్, పిఅండ్‌పి, పర్సనల్), శ్రీ డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం) ఈ ప్లాంట్ ను ప్రారంభించారు. దీనిపై సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ తన హర్షం వ్యక్తం చేస్తూ మూడో దశ నిర్మాణాలను కూడా ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్లాంటు ప్రారంభం సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ పర్యావరణహిత చర్యల్లో భాగంగా వ్యాపార విస్తరణను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ సోలార్ ప్లాంట్లను నెలకొల్పుతోందని వీటి వలన ఏడాదికి సుమారు 120 కోట్ల రూపాయలను ఆదా చేయనున్నామని పేర్కొన్నారు.**

సింగరేణి సంస్థ 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను సింగరేణి వ్యాప్తంగా ఉన్న 8 ఏరియాల్లో వివిధ సామర్థ్యాలు గల 13 ప్లాంట్ల ను నెలకొల్పాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్లను మూడు దశల్లో పూర్తి చేయాలని నిర్మాణ సంస్థలకు కాంట్రాక్టులు అప్పగించింది. మొదటి దశ లో 129 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదన కోసం నాలుగు ఏరియాల్లో ప్లాంట్ల నిర్మాణపు పనులను బీహెచ్‌ఈఎల్ కు అప్పగించింది. దీనిలో ఆర్‌జీ-3 లో 50 మెగావాట్లు, ఇల్లందు లో 39 మెగావాట్లు, మణుగూరు లో 30 మెగావాట్లు, ఎస్టీపీపీ ఆవరణలో 10 మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణాలు పూర్తయి విద్యుత్ ఉత్పాదన చేస్తున్నాయి.

కాగా రెండో దశలో 90 మెగావాట్ల సామర్థ్యంతో 3 ఏరియాల్లో నాలుగు చోట్ల ప్లాంట్లను నిర్మించడం కోసం అదాని నిర్మాణ సంస్థకు కాంట్రాక్టు అప్పగించడం జరిగింది. దీనిలో కొత్తగూడెంలో 37 మెగావాట్లు, మందమర్రి-ఏ బ్లాక్ లో 28 మెగావాట్లు, మందమర్రి- బి బ్లాక్ లో 15 మెగావాట్లు, భూపాలపల్లిలో 10 మెగావాట్ల నిర్మాణం పూర్తి కాగా విద్యుత్ ఉత్పాదన ప్రారంభమైంది. దీంతో సింగరేణి సోలార్ ఉత్పాదన 219 మెగావాట్లకు చేరింది.

దేశంలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న ఏ ప్రభుత్వ రంగ సంస్థ కూడా ఇప్పటి వరకు సోలార్ విద్యుత్ ఉత్పాదన రంగంలోకి దిగలేదు. ఈ విధంగా థర్మల్ విద్యుత్ తో పాటు సోలార్ విద్యుత్ రంగంలో కూడా అడుగుపెట్టిన మొదటి సంస్థ సింగరేణి కావడం విశేషం. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ గత రెండేళ్ల కాలంగా సోలార్ విద్యుత్ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ నెలవారీ సమీక్షలు నిర్వహిస్తూ పనులు అత్యంత వేగవంతంగా పూర్తయ్యేలా చొరవ చూపారు.

## ఇప్పటికే 190 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి:

సింగరేణి ఆధ్వర్యంలో ఇప్పటికే పూర్తయి గ్రిడ్‌కు అనుసంధానమైన సోలార్ విద్యుత్ ప్లాంట్ల ద్వారా ఇప్పటి వరకు (డిసెంబర్ 28వ తేదీ నాటికి) 190 మిలియన్ యూనిట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేశారు. ఈ విద్యుత్ ను విద్యుత్ సరఫరా సంస్థలైన ట్రాన్స్ కో లైన్లకు అనుసంధానం చేసి సింగరేణి వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో తనకు అవసరమైనంత మేర విద్యుత్ ను సింగరేణి వినియోగించుకుంది. తద్వారా ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ సరఫరా నుంచి విద్యుత్ కొనుగోలును తగ్గించింది. దీనితో సంస్థకు ఇప్పటి వరకు రూ.85 కోట్ల మేర ఆదా జరిగింది. మొత్తం 300 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన జరిగితే సింగరేణి సంస్థకు ఏడాదికి రూ.120 కోట్ల ఆదా కానుంది.

## ఈ ఏడాది చివరికల్లా మూడో దశ లో 81 మెగావాట్లు:

ఇదిలా ఉండగా మూడో దశలోని 81 మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణాన్ని అదానీ, నోవస్ గ్రీన్ అనే సంస్థలకు సింగరేణి అప్పగించింది. వీటిలో నీటిపై తేలియాగే 15 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణాన్ని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం లోని జలాశయంపై నోవస్ గ్రీన్ సంస్థ ఇప్పటికే ప్రారంభించింది. కాగా, అదానీ గ్రూప్ వారు ఆర్‌జీ-3 ఓపెన్ కాస్టు డంప్ పై 22 మెగావాట్లు, డోర్లీ ఓపెన్ కాస్టు డంప్ పై 10 మెగావాట్ల నిర్మాణం తోపాటు కొత్తగూడెం, చెన్నూరులో నేలపై నిర్మించే 34 మెగావాట్ల ప్లాంట్ల నిర్మాణాలను చేపడుతున్నారు. ఈ నిర్మాణాలను ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఆదేశాల మేరకు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) శ్రీ డి.సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇటీవలే ఆయన ఢిల్లీ లో సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ డైరెక్టర్, ఇతర ఉన్నతాధికారులను కలిసి పనుల వేగవంతంపై చర్చించారు.

# సింగరేణి వ్యాప్తంగా ఉత్సాహంగా వృక్షారోపణ్ అభియాన్









దేశ అవసరాలకు భూ గర్భం నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ పర్యావరణ హిత దృక్పథం తో మొక్కలు నాటడం, పచ్చదనాన్ని పెంచడాన్ని ఒక నైతిక బాధ్యతగా స్వీకరిస్తోందని, ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపడుతోందని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.శ్రీధర్ వెల్లడించారు.

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశం మేరకు దేశ వ్యాప్తంగా అన్ని బొగ్గు కంపెనీల్లో ప్రారంభించిన భారీ మొక్కలు నాటే కార్యక్రమం “వృక్షారోపణ్ అభియాన్” లో భాగంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన మొక్కలు నాటి సింగరేణి సంస్థలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా కోలిండియా అనుబంధ సంస్థలు, సింగరేణి, నైవేలీ లిగ్నైట్ కార్పోరేషన్ లో మొత్తం 300 చోట్ల జరిగిన కార్యక్రమంలో 6.5 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించారు.

ఇందులో భాగంగా సింగరేణి సంస్థ ఈ ఒక్కరోజునే 2.25 లక్షల మొక్కలు నాటనున్నట్లు ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు. సింగరేణి సంస్థ గత 20 ఏళ్ల కాలంలో ఇప్పటికే 13 వేలకు పైగా హెక్టార్లలో 5 కోట్లకు పైగా మొక్కలు నాటిందనీ, వాటిని వనాలుగా పెంచుతోందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో సింగరేణి ఇప్పటికే 4.6 కోట్ల మొక్కలు నాటిందని, ఈ ఏడాది మరో 50 లక్షల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు.

<u>సింగరేణి వ్యాప్తంగా ఉత్సాహంగా వృక్షారోపణ్ అభియాన్..</u>

సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్.చంద్రశేఖర్ సత్తుపల్లి లో, డైరెక్టర్ (ఫైనాన్స్, పర్సనల్, పి అండ్ పి) శ్రీ ఎన్.బలరామ్ ఇల్లందు లో, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) శ్రీ డి.సత్యనారాయణ రావు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని ఏరియాల్లో జనరల్ మేనేజర్ల సారథ్యంలో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో గత ఏడాది ప్రారంభించిన ఈ వక్షారోపణ్ అభియాన్ కార్యక్రమంలో సింగరేణి 2 లక్షల మొక్కలు నాటింది, ఈ ఏడాదికి నిర్వహించిన కార్యిక్రమంలో గురువారం నాడు ఒక్కరోజే 2.25 లక్షల మొక్కలను నాటింది.









కొత్తగూడెం పివికె5 గనిలో ప్రతి నిమిషానికి 3 లక్షల క్యూబిక్ మీటర్ల గాలిని పంపించగల వెంటిలేషన్ ఫ్యాన్‌ను ఇటీవల డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ ఎస్.చంద్రశేఖర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏరియా జి.ఎం. శ్రీ సి.హెచ్.నర్సింహ్మారావు, జీఎం సేఫ్టీ (కార్పోరేట్) శ్రీ గురువయ్య, జి.ఎం. సేఫ్టీ (కొత్తగూడెం రీజియన్) శ్రీ కుమారస్వామి, ఎస్వోటు డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ దేవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




రామగుండం-1 ఏరియాలో 70 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక క్లే పిల్ తయారీ కేంద్రాన్ని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కె.నారాయణ ఇటీవల ప్రారంభించారు. భూగర్భ గనుల్లో స్టెమ్మింగ్ మెటీరియల్‌గా ఇక్కడ తయారు చేసే క్లే పిల్స్ (గుట్కలు) వాడతారు. కార్యక్రమంలో ఎస్వోటు జి.ఎం. శ్రీ త్యాగరాజు, అధికారులు శ్రీ కె.వి.రావ్, శ్రీ రాంమూర్తి, శ్రీ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మణుగూరు ఏరియా పి.కె. ఓ.సి.-2 విస్తరణలో భాగంగా గౌర్రెపేట వాగు సమీపంలో 3.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సైట్ ఆఫీస్, రెస్ట్ షెల్టర్, క్యాంటీన్ భవనాలకు ఏరియా జి.ఎం. శ్రీ జక్కం రమేష్ ఇటీవల భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏ.జి.ఎం. శ్రీ నాగేశ్వర్‌రావు, ఎస్వోటు జి.ఎం. శ్రీ లలిత్ కుమార్, శ్రీ ఫ్రిజ్ రాల్డ్, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ లక్ష్మిపతి పాల్గొన్నారు.



శ్రీరాంపూర్ ఏరియాలోని పాటిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కోసం 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వెయిటింగ్ హాలును ఏరియా జి.ఎం. శ్రీ ఎం.సురేష్ అక్టోబర్ 29వ తేదీన ప్రారభించారు. ఇక్కడ చదివే వారికి అన్ని రకాల సదుపాయలు కల్పించడం జరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, డీజీఎం పర్సనల్ గోవిందరాజు, శివరావు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందు ఏరియాలో జె.కె.-5 ఓపెన్‌కాస్ట్ గని వలన ఇళ్లు, భూములు కోల్పోయిన గిరిజన భూ నిర్వాసితులకు జి.ఓ.-34 ప్రకారం అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించగా వీరికి ఉద్యోగ నియామక పత్రాలను ఏరియా జి.ఎం. శ్రీ మల్లెల సుబ్బారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జి.ఎం. శ్రీ బండి వెంకటయ్య, డీజీఎం పర్సనల్ శ్రీ జి.వి. మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సి.హెచ్.పి. ఆవరణలో కొత్తగా ఏర్పాటు చేసిన నందనవనం పార్కును డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ ఎన్.బలరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు. ఏరియా జి.ఎం. శ్రీ బి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్వోటు డైరెక్టర్ శ్రీ రవిప్రసాద్, ఎస్వోటు జి.ఎం. క్రిష్ణరావు, ఎజిఎం శ్రీ కమలాకర్ భూషన్ పాల్గొన్నారు.



రామగుండం-2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో కంటిన్యూయస్ మైనర్ ను గనిలోకి ప్రవేశపెట్టే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా జి.ఎం. శ్రీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. 80 కోట్ల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన కంటిన్యూయస్ మైనర్, షటిల్ కార్, ఫీడర్ బ్రేకర్, లోడ్ సెంటర్ యంత్రాలు ఉన్నాయి. ఎస్వోటు జి.ఎం. శ్రీ సాంబయ్య, అధికారులు మోహన్, రెడ్డి, రాధాక్రిష్ణరావు పాల్గొన్నారు.



మందమర్రి ఏరియాలోని ఆర్.కె.పి. ఓ.సి. గని కోసం 11 కోట్ల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన 60 టన్నుల సామర్థ్యం గల 5 డంపర్లను డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ ఎన్.బలరామ్ ప్రారంభించారు. కొత్త యంత్రాల పనిగంటలను సమర్ధంగా వినియోగించాలని కోరారు. ఏరియా జి.ఎం. శ్రీ చింతల శ్రీనివాస్, జి.ఎం. ఓసి గనులు శ్రీ వైజికె మూర్తి, ఎస్వోటు డైరెక్టర్ రవిప్రసాద్ పాల్గొన్నారు.




సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో ముల్కలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సి.ఎస్.ఆర్. కార్యక్రమంలో భాగంగా కరోనా నివారణకోసం ఉచితంగా మాస్కులు, శానిటైజర్లను జి.ఎం. పర్సనల్ వెల్ఫేర్ & సి.ఎస్.ఆర్. శ్రీ కె.బసవయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ డి.శ్రీనివాస్, సీనియర్ పీఓ శ్రీ బేతిరాజు, శ్రీ అంతోటి నాగేశ్వరరావు, శ్రీ గోళ్ల రమేష్ పాల్గొన్నారు.



రామగుండం-3 ఏరియాలో నిర్మిస్తున్న 50 మెగావాట్ల సోలార్ ప్లాంట్లలో ఇప్పటికే 30 మెగావాట్ల ప్లాంటుల నిర్మాణం పూర్తి కాగా మరో 10 మెగావాట్ల ప్లాంటును ఇటీవల డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ డి.సత్యనారాయన రావు ప్రారంభించారు. ఇంకా మిగిలి ఉన్న 10 మెగావాట్ల ప్లాంట్లను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఏరియా జి.ఎం. శ్రీ మనోహర్, జి.ఎం సోలార్ శ్రీ జి.వి.ఎస్.ఎస్.రాజు పాల్గొన్నారు.



నీట్ పరీక్షలో 2 వేల లోపు ర్యాంకు సాధించి కంపెనీ ఇచ్చే స్కాలర్‌షిప్పునకు అర్హత సాధించిన అక్కా, చెల్లెలు, వి.అక్షిత, వి.దీక్షిత లకు ఏరియా జి.ఎం. శ్రీ టి.శ్రీనివాసరావు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల స్కాలర్ షిప్ ను అందజేశారు. వీరు ఇద్దరు ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న శ్రీమతి రజిత కుమార్తెలు. అధికారులు శ్రీ విజయప్రసాద్, శ్రీ అజ్మీరా తుకారం పాల్గొన్నారు.



సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తరపున మంచిర్యాల జిల్లా రెడ్‌క్రాస్ సోసైటీ వారికి 70 లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన అత్యాధునిక అంబులెన్సును డైరెక్టర్ ఫైనాన్స్ శ్రీ ఎన్.బలరామ్, డైరెక్టర్ ఈ&ఎం శ్రీ డి.సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ శ్రీమతి భారతి హోళికేరి కు అందజేశారు. ప్లాంటు సిటిసి శ్రీ సంజయ్ కుమార్ సూర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొదటిసారిగా జియోథర్మల్ విద్యుత్ ఉత్పాదనలోకి సింగరేణి





బొగ్గు ఉత్పత్తి తో పాటు ఇప్పటికే థర్మల్, సోలార్ విద్యుత్ రంగాల్లోకి అడుగు పెట్టిన సింగరేణి కాలరీస్ తాజాగా భూగర్భం నుంచి ఉబికి వచ్చే వేడి నీటితో విద్యుత్ ను తయారు చేసే (జియోథర్మల్) కేంద్రాన్ని మరో ఆరు నెలల్లో ప్రారంభించనుంది. దేశంలో తొలిసారిగా ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ జియో థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణంపై సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ ప్రత్యేక చొరవ తీసుకొని సింగరేణి అధికారులు, నిర్మాణ సంస్థ శ్రీరామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ సంస్థ ప్రతినిధులతో ఇటీవల సమీక్ష నిర్వహించారు. నిర్ణీత గడువు కన్నా ఆరు నెలల ముందు అనగా ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నాటికల్లా నిర్మాణం పూర్తి చేసి జియో థర్మల్ విద్యుత్ ఉత్పాదన చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు శ్రీరామ్ కంపెనీ సైంటిస్టులు, నిర్మాణ ఏజెన్సీ అధికారులు, సింగరేణి అధికారులు తమ పనులను మరింత వేగవంతం చేయడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో జి.ఎం. (కో-ఆర్డినేషన్) శ్రీ కె.సూర్యనారాయణ, జిఎం (రీసెర్చ్ & డెవలప్మెంట్) శ్రీ ఎస్.డి.ఎం.సుభాని, మణుగూరు ఏరియా జి.ఎం. శ్రీ జక్కం రమేష్, జి.ఎం. (సివిల్) రమేష్ బాబు పాల్గొన్నారు.

## 3 వేల చదరపు అడుగుల్లో నిర్మాణం... 20 కిలో వాట్ల విద్యుత్ ఉత్పాదన

మణుగూరు ఏరియా పరిధిలోని అటవీ, గిరిజన గ్రామాలైన పగిడేరు, ఖమ్మంతోగు, బుగ్గ తదితర గ్రామాల్లో వేడి నీటి మడుగులు ఉన్న విషయం దశాబ్ద కాలంగా స్థానికులకు విదితమే. కాగా, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారు పగిడేరు ప్రాంతంలో 10 ఏళ్ల క్రితం డ్రిల్లింగ్ చేస్తున్నప్పుడు గ్రామానికి సమీపంలోని పొలాల్లో వేడి నీరు పెద్ద ఎత్తున ఉబికి వస్తున్న విషయాన్ని గమనించారు. సుమారు వెయ్యి మీటర్ల లోతు నుంచి ఈ నీరు వస్తుందని గుర్తించారు. ఈ ప్రాంతంలో సింగరేణి సంస్థ అధికారులు కూడా తమ బొగ్గు అన్వేషణ లో భాగంగా బోర్ హోల్స్ వేస్తున్నప్పుడు ఇదే విషయాన్ని గమనించారు.

ఈ విధంగా 50-90 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉబికి వస్తున్న వేడి నీటిని వినియోగించి విద్యుత్ ను తయారు చేయవచ్చున్న విషయాన్ని గుర్తించిన సింగరేణి యాజమాన్యం ఈ దిశగా శాస్త్రీయ అధ్యయనం చేసి ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ను ఒక నివేదిక ద్వారా కోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన బొగ్గు శాఖ వారు పగిడేరు ప్రాంతంలో భూగర్భం నుంచి ఉబికి వచ్చే వేడి నీటితో 20 కిలో వాట్ల విద్యుత్ ను ప్రయోగాత్మకంగా ఉత్పత్తి చేయడానికి రూ.1.72 కోట్ల ను కేటాయించి సింగరేణి ఆధ్వర్యంలో ఢిల్లీకి చెందిన ప్రముఖ పరిశోధన సంస్థ శ్రీరామ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ వారికి పనులు అప్పగించడానికి అంగీకరించింది. దీనిపై సింగరేణి అధికారులు, శ్రీరామ్ కంపెనీ వారు కార్యాచరణ ను రూపొందించారు. పగిడేరు సమీపంలో 3 వేల చదరపు అడుగుల ప్రైవేట్ స్థల సేకరణ, గ్రామం నుంచి అప్రోచ్ రోడ్ నిర్మాణం, నీరు ఉబికి వస్తున్న బోర్ హోల్ వద్ద యంత్ర విభాగాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన షెడ్డు నిర్మాణం, ఆ ప్రదేశానికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు, ఉత్పత్తి అయిన విద్యుత్ ను ట్రాన్స్ కో కు అనుసంధానం చేయడానికి కావాల్సిన లైన్ల నిర్మాణంపై కాలానుక్రమ కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

జీఎం (రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్) శ్రీ సుభానీ, మణుగూరు ఏరియా జీఎం శ్రీ జక్కం రమేశ్, డీజీఎం శ్రీ కనకయ్య, శ్రీరామ్ ఇన్స్టిట్యూట్ కు చెందిన జీఎం శ్రీరామ్ కంపెనీ నుంచి డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్స్ ఇటీవల ప్రాజెక్టు నిర్మాణ స్థల ప్రదేశాన్ని పరిశీలించారు. ప్లాంట్ కు సంబంధించిన పూర్తి డిజైన్లు 2021 డిసెంబరు 20 వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 నాటికి ప్లాంట్ విడి భాగాలను పగిడేరుకు రప్పించి అమర్చాలని, 30 మార్చి, 2022 కల్లా విద్యుత్ ఉత్పాదన ప్రారంభం కావాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీ ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ ఈ ప్రయోగాత్మక ప్లాంట్ ను అతి త్వరగా పూర్తి చేయడానికి ఉత్సాహంగా ఉన్నామని, పనులు వేగవంతానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మణుగూరులో చేపట్టిన ఈ జియో థర్మల్ ప్రయోగం విజయవంతమైతే దేశంలో వివిధ ప్రాంతాల్లో ఇటువంటి ప్రాజెక్టులు మరిన్ని చేపట్టే అవకాశం ఉందని చెప్పారు.

# ఆన్‌లైన్ లో కోల్ వాషరీ వ్యర్థాల కొనుగోలుదారుల వివరాల స్వీకరణ







వినియోగదారుల సౌకర్యార్థం అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో సింగరేణి ఎప్పుడూ ముందుంటుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) శ్రీ జె.ఆల్విన్ అన్నారు. సీఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ మార్గనిర్దేశంలో వినియోగదారులకు అందించే సేవలను మరింత సరళతరం చేస్తున్నట్లు తెలిపారు. మణుగూరు కోల్ వాషరీ, ప్రతిపాదిత జేవీఆర్ ఓసీ (సత్తుపల్లి), నైనీ కోల్ వాషరీ (నైనీ) వ్యర్థాల కొనుగోలు దారులు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవడానికి వీలుగా రూపొందించిన అప్లికేషన్ ను ఇటీవల హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) శ్రీ ఆల్విన్, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్, కో ఆర్డినేషన్) శ్రీ కె.సూర్యనారాయణ, జీఎం (ఐటీ) శ్రీ రామ్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు.

జీఎం (కో ఆర్డినేషన్) శ్రీ కె.సూర్యనారాయణ మాట్లాడుతూ జీసీవీ **2200** కిలోక్యాలరీ/ కేజీ కన్నా తక్కువ ఉన్న వ్యర్థాలను ఎన్విరాన్మెంట్ (ప్రొటెక్షన్) రెండో సవరణ నియామావళి-**2021** కి లోబడి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్వహిస్తున్న వినియోగదారులకు విక్రయించనున్నట్లు తెలిపారు. సింగరేణిలోని కోల్ వాషరీలో వివిధ గ్రేడ్ల బొగ్గు వ్యర్థాలు ఎంత మొత్తంలో అందుబాటులో ఉన్న విషయాన్ని కూడా సమగ్రంగా తెలుసుకోవడానికి, తద్వారా తమకు అవసరమైన మేరకు కొనుగోలుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఆయా కోల్ వాషరీల వద్ద అందుబాటులో ఉన్న రవాణా సదుపాయం వివరాలు తెలుసుకొనే వెసులుబాటు ఉందని వివరించారు. ఔత్సాహిక వినియోగదారులు సింగరేణి కార్యాలయాలను సందర్శించకుండా నేరుగా https://scclmines.com వెబ్‌సైట్ లో వివరాలను నమోదు చేసుకుంటే సరిపోతుందని వివరించారు.

విద్యుతేతర రంగం (నాన్ పవర్ సెక్టర్) వినియోగదారుల నుంచి బొగ్గు కొనుగోలు దరఖాస్తుల ను ఆన్ లైన్ లో స్వీకరించడానికి కూడా ఇటీవలే ప్రత్యేక అప్లికేషన్‌ను రూపొందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. తక్కువ సమయంలో అప్లికేషన్ ను రూపొందించిన ఐటీ విభాగం అధికారులను అభినందించారు.

కార్యక్రమంలో డీజీఎంలు శ్రీ ఎన్.వి.రాజశేఖర్, శ్రీ సత్తు సంజయ్, శ్రీ మారేపెల్లి వెంకటేశ్వర్లు, ఎస్.ఓ.ఎం. శ్రీ సురేంద్ర రాజు, డిప్యూటీ మేనేజర్ శ్రీ మహేందర్ రెడ్డి, సీనియర్ ప్రోగ్రామర్ శ్రీమతి షర్మిలా మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక స్పాంజ్ ఐరన్ సంస్థలతో వీడియో కాన్ఫరెన్స్ :

విదేశీ బొగ్గు దిగుమతుల కన్నా దేశీయంగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న సింగరేణి తో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు ఉంటాయని జీఎం(మార్కెటింగ్) శ్రీ కె.రవిశంకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా దేశీయ బొగ్గు కు మార్కెటింగ్ అవకాశాలను పెంచి, తద్వారా విదేశీ దిగుమతులు తగ్గించేందుకు కృషి జరుగుతోందని వెల్లడించారు. ఇందులో భాగంగానే సీ అండ్ ఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు సింగరేణి ద్వారా అదనంగా **2** మిలియన్ టన్నుల బొగ్గును నాన్ రెగ్యులేటెడ్ సంస్థలకు ఈ - వేలం లింకేజీ ద్వారా నోటిఫైడ్ ధరకే విక్రయించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఇటీవల హైదరాబాద్ సింగరేణి భవన్ లో కర్ణాటకలోని బళ్లారి, హొస్పేట కు చెందిన **40** స్పాంజ్ ఐరన్ సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం (మార్కెటింగ్) శ్రీ కె.రవిశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం **2016** లో ప్రవేశ పెట్టిన ఆక్షన్ ఆఫ్ లింకేజీ (ఎఓల్) విధానం ద్వారా పూర్తి పారదర్శకంగా బొగ్గు విక్రయాలను చేసేందుకు అవకాశం లభించిందని, ఈ పద్ధతి ద్వారా ఇప్పటికే **6** సార్లు సింగరేణి వేలం నిర్వహించి సిమెంట్, క్యాప్టివ్ పవర్, స్పాంజ్ ఐరన్, పేపర్, ఫార్మా డ్రగ్స్, తదితర సంస్థలకు **10.8** మిలియన్ టన్నుల బొగ్గు ను లింకేజీ చేసిన విషయాన్ని వివరించారు.

ఏడో సారి అదనంగా **2** మిలియన్ టన్నులకు నిర్వహిస్తున్న ఈ-వేలం నిర్వహణ విధానం, సింగరేణి బొగ్గు నాణ్యత తదితర విషయాలపై అవగాహన కల్పించేందుకు స్పాంజ్ ఐరన్ సంస్థల తో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ కె.సూర్యనారాయణ తెలిపారు. సింగరేణిలో జీ-**5** గ్రేడ్ బొగ్గు కూడా అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. కర్ణాటక లోని పలు సంస్థలు సింగరేణి బొగ్గు గురించి పూర్తి వివరాలు తెలియక పోవడం వల్ల విదేశీ బొగ్గుపై ఎక్కువగా ఆధార పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు ఆయన చెప్పారు.



ప్రతి మనిషికి జీవితంలో సమస్యలు తప్పవు. సమస్య వెంటే పరిష్కారం దాగి ఉంటుంది. దీన్ని కనుక్కోవటానికి కావలసిందల్లా సహనం, ఓర్పు. ఈ రెండు పదాలను ఎవరైతే తను జీవితంలో అన్వయించుకుంటారో వారు విజయం వైపు పయనిస్తారు. నేను బతకడానికి ఏర్పాటు చేసిన సంస్థ వాసంతి క్రియేషన్స్, సామాజిక బాధ్యత తో ఏర్పాటుచేసిన జీవన్ ఆధార్ సంస్థ నిర్వహణ లో నాకు సహకరిస్తున్న నా కుటుంబ సభ్యులకు, సింగరేణీయులకు, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

- శ్రీమతి గోగినేని వాసంతి.

# మహిళా సాధికారికతకు
# మారు పేరు వాసంతి క్రియేషన్

“అలలు నాకు ఆదర్శం, ఎగిసి పడినందుకు కాదు.. పడిలేచినందు కు” అన్న స్వామి వివేకానంద మాటలను ఆదర్శంగా తీసుకొని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు వాసంతి క్రియేషన్ అధినేత గోగినేని వాసంతి. జీవితంలో ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా సరే నిరాశ చెందకుండా ఓర్పు, సహనంతో పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం వరిస్తుందనడానికి ఆమె జీవితం ఒక నిదర్శనం. తాను విజయం సాధించడమే కాకుండా మహిళలు కూడా తనలాగే ఆర్థిక స్వావలంబనతో ముందుకు సాగేలా ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

మణుగూరు ఏరియాలో సింగరేణి కుటుంబం నుండి వచ్చిన వాసంతి, ఈ రోజు ఎందరో మహిళలకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారు. ఆమె తండ్రి వీరగంధం శ్రీనివాస రావు, పీకే ఓసీ లో ఫిట్టర్ గా పనిచేస్తున్నారు. ఆమె పదో తరగతి చదివే రోజుల్లోనే పెళ్లి చేయడంతో చిన్న వయసులోనే కుటుంబాన్ని చూసుకుంటూ చదువును కొనసాగించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ తనకు ఇష్టమైన ఫ్యాషన్ డిజైనింగ్ లో చదువు కొనసాగించారు.




2016 సంవత్సరంలో మణుగూరు ఏరియాలో ఒకే కుట్టు మిషన్ తో వాసంతి క్రియేషన్ అనే సంస్థ ను ప్రారంభించారు. ఫ్యాషన్ డిజైనింగ్ పై ఉన్న ఆసక్తి కి సృజనాత్మకత జోడించి వివిధ డిజైన్లలో డ్రెస్ లను రూపొందించారు. దీంతో అనతి కాలం లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వాసంతి క్రియేషన్ పై మహిళలకు ఎక్కువ మక్కువ ఏర్పడింది. వాసంతి క్రియేషన్ ద్వారా దాదాపు 40 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించడం విశేషం. వీరంతా నిరంతరం శ్రమిస్తూ మహిళలకు కావాల్సిన వినూత్నమైన డ్రస్ డిజైన్స్ అందిస్తున్నారు. సృజనాత్మకత ఉన్న వీరి డ్రస్సులను చూసి విదేశాల నుంచి కూడా ఆర్డర్లు వస్తుండం విశేషం.



కృషి తో నాస్తి దుర్భిక్షం అన్న మాటలు వాసంతి విషయంలో అక్షర సత్యమయ్యాయి. కష్టాన్ని నమ్ముకున్న ఆమెను విజయం వరించింది. అతి తక్కువ సమయంలోనే ప్రజలలో మంచి పేరు సంపాదించారు. అలాగే సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకుంటూ సోషల్ మీడియా మాధ్యమాన్ని ఉపయోగించుకుంటూ తాము రూపొందిస్తున్న డిజైన్లను వినియోగదారుల చెంతకు చేర్చుతున్నారు.

వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కష్టపడుతూ వాసంతి క్రియేషన్ సంస్థను విజయం వైపు నడిస్తున్నారు. తన వద్ద పనిచేసే ఉద్యోగుల సంక్షేమమే కాదు, సమాజం పట్లకూడా అంతే అంకిత భావం తో, బాధ్యత తో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు వాసంతి. మణుగూరు ఏరియా జీవన్ ఆధార్ అనే ఒక స్వచ్ఛంద సంస్థ ను ఏర్పాటు చేసి, చుట్టుప్రక్కల గల అనేక గ్రామాలలోని మహిళలు చేరదీసి, వారి అభిరుచులకు అనుగుణంగా కుట్లు, అల్లికలు మరియు ఫ్యాషన్ డిజైనింగ్ లో ఇప్పటి వరకు దాదాపు 300మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. వినియోగదారుల అభిరుచులు, వ్యాపార నిర్వహణ, బ్యాంక్ రుణాలు తదితర అంశాలలో కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తూ మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారు.

కరోన విపత్కర సమయంలో వాసంతి క్రియేషన్ సంస్థ ద్వారా మాస్క్ లను తయారు చేసి మణుగూరు ఏరియా సింగరేణీయులకు ఉచితంగా అందించడం విశేషం. కరోన సమయంలో ఉపాధి కోల్పోయిన పేదలకు నిత్యవసర వస్తువులు అందించి సామాజిక బాధ్యతను నిర్వర్తించారు.

- యండి. హబీబ్,
అసిస్టెంట్ సూపరింటెండెంట్, ఓసీ స్టోర్స్,
మణుగూరు, సెల్: 9441490174

# ప్రగతి పథంలో సింగరేణి



అక్టోబర్ 5వ తేదీ నాడు ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సింగరేణిలో లాభాల బోనస్ 29 శాతం పెంపుపై సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎం.ఎల్.ఎ.లు, సంస్థ ఛైర్మన్ &ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు



కిష్టారం ఓపెన్‌కాస్ట్ గని వద్ద ప్రి-వే బిన్ ట్రక్ లోడింగ్ సిస్టంను ప్రారంభిస్తున్న
డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ డి.సత్యనారాయణ రావు



కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంటును ప్రారంభిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్
శ్రీ అనుదీప్ దురిశెట్టి ఐ.ఎ.ఎస్., డైరెక్టర్ (ఫైనాన్స్, పి&పి మరియు పర్సనల్) శ్రీ ఎన్.బలరామ్, ఐ.ఆర్.ఎస్.



సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఫ్లైయాష్ రవాణా కోసం నిర్మించిన కొత్త వే బ్రిడ్జి ని
ప్రారంభిస్తున్న డైరెక్టర్ (ఇ&ఎం) శ్రీ డి.సత్యనారాయణరావు



అడ్రియాల గనిలో ఉత్పత్తి పెంపుదల చర్యలపై గనిలో జి.ఎం. మరియు అధికారులతో సమీక్ష నిర్వహించిన
అడ్వైజర్ మైనింగ్ శ్రీ డి.ఎన్.ప్రసాద్



అటవీ భూముల బదలాయింపు పర్యవేక్షణలో భాగంగా ఆర్.జి.-3 ఓ.సి.-1 ఎక్స్‌టెన్షన్ ప్రాంతాన్ని సందర్శించిన
కేంద్ర పర్యావరణ, అటవీశాఖ హైద్రాబాద్ రీజియన్ ఇంఛార్జ్ శ్రీ ఎన్.ఎస్.మురళీ, సింగరేణి అడ్వైజర్ ఫారెస్ట్రీ శ్రీ కె.సురేంద్రపాండే



సింగరేణి వ్యాప్తంగా స్వంతగా మొక్కలు నాటుతున్న కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీ ఎన్.బలరామ్
తన 12 వేల మొక్కను గ్రీన్ ఛాలెంజ్ నిర్వాహకులు ఎం.పి. సంతోష్ కుమార్ సమక్షంలో నాటుతున్న దృశ్యం

Printed & Published by : K.SURYANARAYA, CPRO, GM (Co-ordination) on behalf of The Singareni Collieries Company Ltd.,
Singareni Bhavan, PB No. 18, Red Hills, Hyderabad - 500 004. Telangana State. Ph: 040–23142151